# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

www.ntnews.com
/ntdailyonline

NAMASTE TELANGANA

బుధవారం
WEDNESDAY
4.6.2025

కరీంనగర్
KARIMNAGAR

పేజీలు: 12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం
Pages: 12+8 Pages NIPUNA Supplement

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 340 || వెల (Price) రూ.6.50

నవమి

PUBLISHED FROM
KARIMNAGAR
• HYDERABAD • WARANGAL
• KHAMMAM • NALGONDA
• MAHABUBNAGAR
• NIZAMABAD


బుధవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-48. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 11-54 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి రాత్రి 3-36 వరకు. వర్జ్యం: ఉదయం 8-56 నుంచి ఉదయం 10-43 వరకు. రాహుకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-52 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-48 నుంచి పగలు 12-40 వరకు. అమృతకాలం: రాత్రి 7-36 నుంచి రాత్రి 9-22 వరకు.

## మీరేమైనా చరిత్రకారులా?



- కన్నడ వివాదంపై కమల్‌కు కర్ణాటక హైకోర్టు ప్రశ్నలు
- క్షమాపణ చెబితే సమస్య సమసిపోతుందని వ్యాఖ్య
- క్షమాపణ చెప్పబోనన్న కమల్

> 8

## ఈ సాలా కప్ ఆర్‌సీబీదే



- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

> 12

# బీజేపీ సిందూరం.. మహిళలు గరం గరం

## ఉత్తరాదిలో బెడిసికొట్టిన సిందూర్ అభియాన్.. గల్లా పట్టి నిలదీస్తున్న ఆడబిడ్డలు

*రాజకీయం తలకెక్కితే ఉచితానుచితాలు తెలియవు. ఓట్ల మత్తులో మునిగితేలినప్పుడు ఏది మంచి ఏది చెడు అర్థం కాదు. అధికారమే అంతిమ లక్ష్యం అయినప్పుడు ఆడబిడ్డ కూడా ఓటుగానే కనిపిస్తుంది. బీజేపీపరిస్థితి ఇప్పుడు అట్లాగే ఉన్నది.*

సిందూరం అంటే వివాహ సమయంలో భర్త భార్య నుదుటిన దిద్దే కుంకుమ. అది మహిళ వైవాహిక స్థితిని, భర్త సౌభాగ్యాన్ని సూచిస్తుంది. మహిళకు సిందూరాన్ని ఇచ్చే అర్హత భర్తకు మాత్రమే ఉంటుంది. పవిత్రమైన ఈ ప్రక్రియను సిందూర దానం అంటారు.

*పాకిస్థాన్‌పై సైనిక దాడికి ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దాన్నుంచి ఓట్లు ఎలా దండుకోవాలా? అనే ప్రయత్నంలో బీజేపీ పడ్డది. అందులో భాగంగా సిందూర్ అభియాన్ పేరిట ఓ కార్యక్రమాన్నిదాదాపు మొదలు పెట్టింది. ఇంటింటికీ వెళ్లి మహిళలకు సిందూరాన్ని పంచడం దీని ఉద్దేశం.*

గతంలో సర్జికల్ స్ట్రైక్స్‌ని, సైనికుల త్యాగాలను ఎన్నికల ప్రయోజనాల కోసం వాడుకున్న బీజేపీ, మొన్నటి లోక్‌సభ ఎన్నికల ముందు ఇంటింటికీ వెళ్లి అయోధ్య రామాలయ అక్షతలు పంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా సిందూరాన్ని పంచి భావోద్వేగాలను రెచ్చగొట్టవచ్చని బీజేపీ నేతలు భావించినట్టు ఉన్నారు. అయితే డామిట్ కథ అడ్డం తిరిగింది.

*సిందూరంతో ఇంటింటికీ వెళ్తున్న బీజేపీ నేతలకు ఉత్తరాది మహిళలు ఎదురుతిరుగుతున్నారు. 'నువ్వెవడివి సిందూరం ఇవ్వడానికి? నా మొగుడివా?' అని వారు నిలదీస్తున్నారు. 'దమ్ముంటే నా పాపిట సిందూరం దిద్ది చూపించు' అని గల్లా పట్టిమరీ వారు సవాల్ విసురుతున్నారు. 'మమ్మల్ని రక్షించలేని మీరు సిందూరం ఇస్తారా? ఈ గాజులేసుకొని వెళ్లిపోండి' అని ముఖం మీదే తిడుతున్నారు.*

ఈ వ్యతిరేకత భరించలేక బీజేపీ నేతలు అసలు తాము సిందూరం అభియాన్‌నే మొదలుపెట్టలేదని వివరణ ఇచ్చుకోలేక ఆపసోపాలు పడుతున్నారు.




- రాజకీయ లబ్ధికి 'ఆపరేషన్ సిందూర్' వాడకం
- ఏడాది పాలన పూర్తైన సందర్భంగా జూన్ 9న ప్రారంభించాలనుకొన్న కమలదళం నాయకులు
- దైనిక్ భాస్కర్ వంటి హిందీ పత్రికల్లో కథనాలు
- బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో ముందే 'ట్రయల్'
- సిందూరం పంపిణీని తిరస్కరించిన ఆడబిడ్డలు
- భర్త ఇవ్వాలిగానీ, పార్టీ ఇవ్వడమేంటని ప్రశ్నలు
- సర్వత్రా విమర్శలతో వెనక్కి తగ్గిన కమలం పార్టీ
- అసలు కార్యక్రమమే చర్చకు రాలేదని బుకాయింపు
- 'సిందూరం'తో ఓట్లు అడుక్కోవడమా?: విపక్షాలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనేది యావత్ జాతి జనులకు ఓ భావోద్వేగ అనుభవం. భారత ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచేసిన ముష్కర మూకలపై మన జవాన్లు సాగించిన ఓ విజయ విహారం. అయితే, 'రాజకీయాలకు కాదేదీ అనర్హం' అన్నట్టు బీజేపీ నాయకులు ప్రవర్తిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్'ను కూడా తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడానికి ప్రయత్నించారు. ఇందులో భాగంగానే 'ఆపరేషన్ సిందూర్' క్రెడిట్‌ను కొట్టేయడానికి 'ఘర్ ఘర్ సిందూర అభియాన్' పేరిట దేశవ్యాప్తంగా ప్రతీ గడపకూ సిందూరం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. మూడో విడుత ఎన్డీయే పాలనకు ఈ నెల 9వ తేదీతో ఏడాది నిండుతుంది. ఇదే సరైన సమయం అనుకొన్న బీజేపీ నేతలు.. ఆ రోజు నుంచి ఈ కార్యక్రమాన్ని నెల రోజులపాటు కొనసాగించడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రముఖ హిందీ దినపత్రిక దైనిక్ భాస్కర్‌తో పాటు పలు టీవీ ఛానళ్లలోనూ వార్తలు ప్రసారమయ్యాయి. 'సిందూర అభియాన్' కార్యక్రమం 9న > 8వ పేజీలో

# మోదీ.. జాతికి జవాబు చెప్పండి!

*కోల్పోయిన పౌరుల ప్రాణాలపైనా చర్చపెట్టండి*



- 'ఆపరేషన్ సిందూర్'పై చర్చిద్దాం రండి
- ఏకతాటి మీదకు 16 ప్రతిపక్ష పార్టీలు
- పార్లమెంట్ ప్రత్యేక సెషన్‌కు డిమాండ్

**నష్టాలు కాదు.. ఫలితమే ముఖ్యం**

సిందూర్‌లో భారత్‌కు నష్టంపై మళ్లీ సీడీఎస్ చౌహాన్ వ్యాఖ్యలు



**ప్రధానికి 200 మంది ఎంపీల లేఖ**

- పహల్గాం ఉగ్రదాడి, కాల్పుల విరమణ, ట్రంప్ జోక్యంపై చర్చకు పట్టు
- ట్రంప్ సరెండర్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు: రాహుల్
- ప్రత్యేక సమావేశాలు పెట్టాలంటే ట్రంప్‌ను కలవాలా?: సంజయ్ రౌత్

హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్ వైమానిక స్థావరాలను తుత్తునియలు చేసింది. మన ఆర్మీ విజయం ముంగిట ఉందనగా.. కేంద్రంలోని మోదీ సర్కారు కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో ఈ వ్యవహారంపై యావత్తు జాతి జనుల్లో ఎన్నో ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. దీనిపై ప్రధాని > 8వ పేజీలో

# రైతుల భూమిలో గోశాల

## దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతుల గగ్గోలు

- ఎనికెపల్లిలో ఏర్పాటుకు సర్కారు నిర్ణయం
- 99.14 ఎకరాల భూమి స్వాధీనానికి సిద్ధం
- గతంలోనే ఎమ్మెల్యే యాదయ్య వద్ద గోడు
- అన్యాయం చేయొద్దని ఆర్డీవోకు వేడుకోలు
- తాజాగా భూములు సర్కారువంటూ బోర్డులు
- పరిశీలనకొచ్చిన కలెక్టర్ ఎదుట రైతుల నిరసన
- సాగులో ఉంటే న్యాయం చేస్తామన్న కలెక్టర్
- గండిపేట గోశాల ఎనికెపల్లికి తరలింపు?



ఎనికెపల్లిలో రైతులు సాగుచేసుకుంటున్న భూములు ఇవే

మొయినాబాద్, జూన్ 3: ఫ్యూచర్ సిటీ కోసం భూముల సేకరణ.. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు రైతుల భూముల్లో సర్వే.. పచ్చని గిరిజన రైతుల భూముల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటు.. తాజాగా గోశాల ఏర్పాటుకు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో ప్రభుత్వ బోర్డుల ఏర్పాటు! ఇలా నిత్యం రాష్ట్రంలో ఏదో ఒకచోట రైతులు రోడ్డున పడుతూనే ఉన్నారు. అవసరం ఏదైనా సరే! రేవంత్ సర్కారు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న రైతుల భూములపై పంజా విసురుతున్నది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనికెపల్లి పరిధిలోని 99.14 ఎకరాల సాగు > 2వ పేజీలో

## గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మాకెందుకు?

కొంగరకలాన్‌లో అధికారులను నిలదీసిన రైతులు

## పెట్టుబడులతో రండి



- బీఆర్‌ఎస్‌తో ఐటీకి హైదరాబాద్ ల్యాండ్‌మార్క్
- కేసీఆర్ వినూత్న పాలసీలతో విశేష గుర్తింపు
- కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తుకు లాభమే
- మళ్లీ అధికారంలోకి రాగానే ఐటీ అభివృద్ధికి కృషి
- డాలస్‌లో ఐటీ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

> 2

*భారత దేశంలో పెట్టుబడులు పెట్టి మాతృభూమి రుణం తీర్చుకోండి.. దేశంలోని యువత మీలాంటి వారి కోసమే ఎదురు చూస్తున్నది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెచ్చిన ఐటీ, అనుబంధ పాలసీలతో తొమ్మిదేండ్లలోనే ఐటీకి హైదరాబాద్ ల్యాండ్ మార్క్‌లా మారింది. -కేటీఆర్*

## ఎర్రగడ్డ దవాఖానలో ఫుడ్‌పాయిజన్.. 70 మందికి అస్వస్థత

> 2









తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మహిళా నేతలు తుల ఉమ, రమాదేవి, సుశీలారెడ్డి, సుమిత్ర ఆనంద్

**పరిశ్రమలు దేవుడెరుగు.. పరువంతా పాయె..!** > 3

# తెలంగాణ పరువు తీశారు!

- అందాల పోటీలతో అంతర్జాతీయ అప్రతిష్ట
- పోటీదారులను కనీసం మనుషుల్లా చూడలే
- వారిని అంగట్లో బొమ్మల్లా ట్రీట్ చేశారు
- అన్నదాతల్ని విస్మరించి.. అందాల పోటీలా?
- సీఎం సోదరుడితో మెమొంటోలు ఇప్పిస్తరా?
- ఎంపీ చామల కిరణ్‌కు మతి భ్రమించింది
- బీఆర్‌ఎస్ మహిళా నేతల ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో నిర్వహించిన అందాల పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన పోటీదారులను మనుషుల్లాగా చూడలేదని, వారిని అంగట్లో బొమ్మల్లా చూశారని బీఆర్‌ఎస్ మహిళా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్ మహిళానేతలు తుల ఉమ, రమాదేవి, సుశీలారెడ్డి, సుమిత్రా ఆనంద్, అన్నపూర్ణ మంగళవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, మంత్రులు రైతుల > 3వ పేజీలో








## మ్యాగీ వివాదంపై విచారణ లేదు!

మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై నీళ్లు నమిలిన మంత్రి జూపల్లి > 3



## హైదరాబాద్‌కు మళ్లీ రమ్మన్నారారు

బాంబు పేల్చిన మంత్రి పొన్నం ఇరకాటంలో రేవంత్ సర్కారు > 3

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

దిగుబడి రాక మనస్తాపం.. పురుగుల మందు తాగి మృతి

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం.. మెదక్ జిల్లాలో ఘటన > 7

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 504**